# ముద్రిక

## గుర్తుండే కథ

నవరత్నఖచితమైనటువంటి బంగారు కంకణాలు ధరించిన ఒకానొక సుకుమారపు ఆడచెయ్యి వజ్రవైఢూర్యాలు తాపడం చేసిన దంతపు పెట్టె తెరిచింది. దేదీప్యమానంగా వెలిగిపోతున్న ఆ కంకణాల కాంతులతో పెట్టెలో ఉన్నటువంటి వస్తువు కనబడుతుంది కదా అవి ఆ జవరాలి కళ్ళు చూస్తే ఏమిటి కనపడిందయ్యా అంటే ?—

ఖాళీ పెట్టె !!!

అయినా ఆ నెరజాణ తొణికిందా? బెణికిందా, కెవ్వున అరిచిందా, గాభరా పడిందా ?

లేదు

పోయిన వస్తువు పుల్లా, కాదే! దక్షిణాపథమంతటికీ ఏకచ్ఛత్రాధిపత్యం స్థాపించు కొన్నటువంటి సర్వంసహా చక్రవర్తి సంతకానికి ప్రత్యామ్నాయ చిహ్నం! సాక్షాత్తూ శ్రీకృష్ణదేవరాయలవారి రాజముద్రిక !!

ఆ ముద్రిక ఏనాటి ఏ కాగితంపైన ఉపయోగించితే ఆ కాగితం రాజశాసనం అయిపోతుంది.

మహారాజాధిపతిని బికారిగా, మామూలు వాడిని మండలాధిపతిగా మార్చేయ గలశక్తి దానికున్నది.

---

ఆరుద్ర

---

అది ఎవరిచేతిలో వుంటే వాళ్ళు సర్వాధికారాలుగల సార్వభౌముడికి బదులుగా శ్రీముఖాలు జారీచేయవచ్చు అటువంటి రాజముద్రిక కనపడకుండా పోతే ఆ అబల చీమకుట్టినట్టయినా బాధ పొందలేదు. పేటిక నెలాగయితే చప్పుడు చేయకుండా తెరిచిందో అలాగే సవ్వడి కాకుండా మూసివేసింది.

పట్టుదూది పరుపులమీద మెత్తని పాదాలతో అంగుళం కొల్చుకుంటున్నట్టు అతి సుతారంగా నడిచింది బాలీసుల నానుకుని కూర్చున్న వీరుడి ఒడిలోకి వాలిపోయింది అతడి చెక్కిలిపై తన చెక్కిలి చేర్చింది అతడి నల్లని చెక్కిళ్ళపై ఈమె పసిడి వన్నె బుగ్గలు చేరే సరికి ఎలాగ కనబడుతుందంటే పదార వన్నె మేలిమి ముద్దగీటు రాయిమీద ఉన్నట్టు గోచరిస్తుంది.

ఆ వగలాడి తన్నేలినవాడి చెక్కిలిపై తన చెక్కిలి చేర్చి వూరుకొందా? లేదు, అతడి చెవి వద్దకు తన పెదవులను పోనిచ్చింది "నాయకా! కొంప మునిగింది, రాజముద్రిక పేటికలో లేదు" అని మెల్లిగా చెప్పింది.

అతడు "హేమాంగీ" అని అంత మెల్లిగానూ ఆశ్చర్యం చెందాడు.

ఆ నాయకుడు నాగమనాయకుడు శ్రీకృష్ణదేవరాయలవారితో శేఖానా అధికారి.

హేమాంగి ఈ నాయనింవారి ఉంపుడుకత్తె. లోకల్లా ఇంపైన సొంపైన అందగత్తె.

పాండ్య, చోళరాజ్యాల సరిహద్దు సీమలో పచ్చపట్టు గుడారాలు, వందిటి గుడారాలు, చిత్తరువుల గుడారాలు, జిడ్డుమైనపు పూల గుడారాలు ఎన్నో ఎడ లేకుండా ఎత్తించారు నాయనింవారు.

ఆ గుడారాల నడుమ నలుబది స్తంభాల నామతీర్థంపు గుడారంతో నాగమనాయనింవారు నెలకొనియున్నారు.

అందులోనే ఈ సంఘటన జరిగింది.

రాజముద్రిక కనబడటంలేదని హేమాంగి చెప్పేవరికి నాయనింవారి మోము తెల్లవారుఝామున తూర్పు దిక్కువలె అయింది.

"అపహరించినవ ఎవరై యుంటారు?" అని నాయనింవారు అతి నెమ్మదిగా తనలో తాను అనుకొంటున్నట్టు హేమాంగిని అడిగారు.

రెండువేల గుర్రం, ఆర్వేల కాల్బలం చుట్టూ కావలా ఖణాయించి వుంటూ వుండగా నడి గుడారంలోకి జొరబడి ఎవరు దొంగతనం చేయడానికి కావలసినంత గుండెధైర్యం గలవారు? రాజముద్రికను అపహరించవలసినంత అవసరం ఏముంది?

నాయనింవారు యోచించారు; మోము తిప్పి హేమాంగి వంక సాభిప్రాయంగా చూసి తల పంకించారు 'నీవు నీ తారహారాన్ని భద్రం చేసే పేటిక కూడ అచ్చంగా యిలాగే వుంటుంది? దా అది యిలా తే" అని ఆజ్ఞాపించారు హేమాంగి తారహార పేటికని తీసుకొనివచ్చి నాయనింవారి యెదుట పెట్టింది తారహారాన్ని తస్కరించదలచుకున్నవాడు తడబడి పొరపాటున రాజముద్రిక అపహరించాడేమోనని అభిప్రాయపడ్డారు వారు.

వారు పేటికని తెరిచారు తళతళా మెరుస్తూ అందులో తారహారం వుండా? లేదు.

తస్కరుడు రెండూ కాజేసినాడు.

ఎందుకు?

తారహారంవల్ల దొంగకు లాభం



విర్యం

కలుగవచ్చు. రాజముద్రిక నపహరించ డంలో వాడి ఉద్దేశం ఏమిటి?

నాయనింవారికి ఏమీ పాలుపోక తూర్పుదిక్కులాగే వారి తెలివిగూడా తెల్లవారిపోయింది. హేమాంగి శ్రీవారి శిరస్సును ఒడిలోకి తీసుకొని నిమురుతూ ఆలోచించింది.

"నాయనా! రాజముద్రికవల్ల ఎవరికి లాభం? అని ప్రశ్నించి తానే జవాబు చెప్పింది. ఆ ముద్రిక ఎవరి చేతిలో వుంటే వారు రాజశాసనాలు చేయవచ్చు. పన్నెండ్ల నాయనింవారిని కూడా రాయలవారు అటువంటి శాసనాలు చేయమనే కదా, ఈ పాండ్య చోళ సరిహద్దుసీమకు అంపించారు? ఈవిధమైనటువంటి రాజశాసనాలు చేస్తే ఎవరికి అపకారం కలుగుతుందో వారికి రాజముద్రిక తమవద్ద లేకపోయిన పక్షంలో లాభం కలుగుతుంది. అన్నది తగ్గుస్థాయిలో ఆమె.

శాసనాలు పరిశీలించి చదువుతున్నప్పుడు ఆ పక్షంలో ఎవరికో ఒకరికి లాభకరంగానే తీర్పు యివ్వక తప్పదు. అటువంటి తీర్పు ఎవరికి అనుగుణంగా వుండాలో చెప్పండి! హేమాంగికికూడా తెలిసివుండాలె నాయనింవారు. అంతలోనే వారికి దిగిన పాండ్య చోళ రాజ్యాల్లో ఏ ఒక్కరో రాజముద్రికను అపహరించివుంటారు. ఈవిధంగా తన ఊహ పాయాన్ని నాయనింవారికి హేమాంగి విన్నవించుకొంది.

ఈ విన్నపాలు విన్నవారై వారు ఏమన్నారంటే "ఈ యిద్దరిలో ఎవరు



పిచ్చాసుపత్రిలో ఒక పిచ్చివాడు బావిలో దూకాడు. మరొక పిచ్చివాడు ఆ దూకినవాణ్ణి వెంటనే రక్షించాడు. ఇది చూసిన 'పిచ్చిడాక్టరు' అంతటి తెలివితేటల్తో రక్షించిన పిచ్చివాడి పిచ్చికుదిరింది కనుక వాణ్ని వెంటనే విడుదలచేయాలని నిశ్చయించి ఆ విషయం పిచ్చివాడికి చెప్పడానికి వెళ్ళాడు. అక్కడ పిచ్చికుదిరిన పిచ్చివాడు బావిలో దూకినవాడి మెడకు ఓ తాడుకట్టి గదికప్పుకి వేలాడదీసి సురుతున్నాడు. నిర్వాంతపోయిన డాక్టరు ఏమిట్రా యీ అఘాయిత్యం అని అడిగితే బావిలో దూకి బాగా తడిచిపోయాడు సార్, ఆరబెడుతున్నానన్నాడు ఆ పిచ్చికుదిరినవాడు.

యిటువంటి గుండెలు తీసినపనిచేశారో ఎలాగు కనిపెట్టడం?

వీరశేఖర చోళుణ్ని, చంద్రశేఖర పాండ్యుణ్ని సముఖానికి రప్పించి అడిగితే తేలే ప్రశ్నా యిది?

కాదు.

రాజముద్రికని అపహరించడం మహాపచారం. పాండ్యుడుగాని, చోళుడుగాని అలా చేసినట్టు ఒప్పుకుంటారా? ఒక

(మిగతా 22 వ పేజీలో)

cylender ఒక్కళ్ళది Rice factory sotoy chimney" అన్నాడు సంగ మయ్య లేచి వెళ్ళిపోతూ

"వాడెవడో చాలా obsence గా మాట్లాడే ఉచ్ఛాలాగున్నాడే" అంది యువతి. "కాదు, వాడూ మాకోవకు చెందినవాడే Soda gass Iron cylender గాడే. తనతో హస్కు కొట్టేది దొరుకుతుందా అని చూస్తున్న వాడే" అని అన్నాడు యువకుడు. దూరంగా దరోధీస్మీమరు ఫిబ్రవరి చీకట్లో స్టార్టింగయి కూసింది. 'బాగాకవిపెట్టేవు' అంది యువతి ★

---

(11వ పేజీ తరువాయి)

వేళ ఈవిధంగా పిలిచి అడిగితే నాయనిం వారికెంత నగుబాటు ! భద్రత గుడా రాల నట్టనడుమనున్న నలభై స్తంభాల నాన తీర్చిన గుడారంలో ఉంపించినటు వంటి రాజముద్రికను నాయనింవారు కాపాడలేకపోయారన్న పైనం వెలికి వస్తే యింకేముంది ? రాజముద్రికని కాపాడలేకపోవడం రాజ్యాన్ని రక్షించ గల స్తోమతలేదని చాటించుకోడమే దాక !

'సాధనం ఏమిటా ?' అని నాయనిం వారు తలపట్టుకు యోచించసాగారు. వారిని కన్నార్పకచూసింది హేమాంగి "దక్షత తగలడబెట్టేవుంది" అని శ్రీవారు స్వగతంగా విసుక్కొన్నారు.

'తగలడ్డం' అన్నమాట విన్న హేమాంగి తన్నేలినవారిని చూసింది. చూసి వారు తలపట్టుకు కూర్చోవడం చిత్తగించింది

"నాయుడా ! తలపట్టుకు కూర్చుంటే ఏం ప్రయోజనం" అంది.

'తలకట్టుకు పడుకోండి' అని సలహా యిచ్చింది. ఆ నెరజాణ.

'పడుకుంటే...' అని అర్థోక్తిలో అడిగారు వారు.

'తగలడుతుంది !' అందామె.

'ఏమిటి ?'

'అది తమకు అనవసరం నన్నే లిన నాయనింవారికి కావలసినది రాజము ద్రిక భద్రంగా తిరిగిరావడం నా మాట వింటే అది జరుగుతుంది' అందామె.

రెప్పపాటుకాలం నాగమ నాయకులు హేమాంగిని చూశారు

తెల్లవారిందని వైతాళికులు గుడారం వెలుపల గానంచేస్తూ నాయనింవారికి మేలుకొలుపులు పాడుతున్నారు. వారు హేమాంగి సలహాప్రకారం తలకట్టుకు పడుకొన్నారు.

## 2

కృష్ణదేవరాయలవారు కటకం మొద లుకొని కన్యాకుమారిదాకా రాజ్యం యేలుతూవుండగా మధురలో చంద్ర శేఖర పాండ్యుడున్న, తంజావూరులో

వీరశేఖర చోళుడున్నూ రాయలవారికి వశవర్తులై రాజ్యంచేస్తూవుండిరి.

ఈ దక్షిణరాజ్యం యావత్తూ విజయనగరం తోశేఖానాకు అదమానంవున్నది. పాండ్యుడి దగ్గరనుంచి, చోళుడివద్దనుంచి కప్పాలు పుచ్చుకుంటూ తోశేఖానా అధికారి నాగమనాయనింగారు రాయలవారిని కొలుచుకుంటూ విజయనగరంలోనే వుంటున్నారు.

ఇలా వుండగా,

చోళుడిరాజ్యం కట్టుకుందామని పాండ్యుడు, పాండ్యుడి సింహాసనాన్ని పట్టుకుందామని చోళుడు ఎత్తులపై ఎత్తులు వేసుకుంటూ వున్నారు. ఒకరి భోగట్టాలు యింకొకరు వేగులవాళ్ళవల్ల విన్నటువంటివారై సమయంకోసం యిద్దరూ వేచియున్నారు.

విజయనగరం వేగులవాళ్ళు ఊరికే వూరుకున్నారా? సామంతులిద్దరూ సమర సన్నాహాల్లో నిమగ్నులవుతున్నారని రాయలవారికి వేగులు విన్నపాలు అంపించుకొన్నారు.

ఇలాగ విజయనగరం వేగులవాళ్ళు విన్నపాలు అంపించుకొన్నట్టు చోళుడి వేగులు, పాండ్యుని గూఢచారులు తెలుసుకొన్నటువంటివారై తమ ఏలికలకు మనవిచేసుకొన్నారు.

అంతలో ఏం జరిగిందయ్యా అంటే, చోళుడు పాండ్యుడిమీద చాడీలు చెప్పుకుంటూ రాయలవారికి ఫిర్యాదు చేసుకున్నాడు. పాండ్యుడు చోళుడిమీద నేరాలు మోపుతూ రాయలవారిపేర కమ్మ వ్రాయించినాడు.

ఈ రెండు అభియోగాలు విన్నటువంటివారై రాయలవారు తోశేఖానా అధికారి నాగమనాయనింవారిని పిలిపించి, దక్షిణదేశం యావత్తూ మీ తోశేఖానాకు అదమానం వున్నదిగదా! మీరు సైన్యసమేతంగా పోయి యిద్దరి అభ్యర్థనలూ వినండి. తగినట్టుగా తీర్పు యివ్వండి. మీరు చేసిన తీర్పు మేము చేసినట్టే. అందుకు నిదర్శనంగా మా రాజముద్రికను మీ చేతిలోనే ఉంపిస్తున్నాం" అన్నారు.

'మహాప్రసాదం!' అని నాగమనాయనింవారు రాజముద్రికను దోసిట పుచ్చుకొన్నవారై, వజ్ర వైడూర్యాలు తాపడం చేసిన దంతపుపెట్టెలో భద్రం చేశారు. నాయనింవారికి రాయలవారు రాజముద్రికను ఇవ్వడం నిండు పేరోలగంలో జరిగింది.

రెండువేల గుర్రం, ఆరువేల కాల్బలం గల దాణువను సమకూర్చుకుని నాయనింవారు దక్షిణాపథానికి తరలివెళ్ళి పాండ్య, చోళ దేశాల సరిహద్దుసీమలో గుడారాలెత్తించారు.

తమ సముఖానికివచ్చి విన్నపాలు చేసుకోవలసిందని పాండ్యుడికీ, చోళుడికీ వర్తమానం చేసినారు.

చోళుడు వచ్చి తన గడసీమ గుడారాలలో విడిసినాడు. అల్లాగే పాండ్యుడున్నూ తన సీమలో మకాం చేసినాడు.

ఇద్దరూ రోజూ నాగమనాయనింవారి సముఖానికి సపరివారంగా వెళ్ళి తమతమ వాదనలు నివేదించుకొంటున్నారు

ఆరురోజులూ ఆవిధంగా వాదనలు విన్నటువంటివారై ఏడోరోజు మాపటివేళ నాయనింవారు ఏమన్నారంటే 'చోళుడా ! నీవు మనవి చేసుకొన్నదీ విన్నాను. పాండ్యుడా ! నువ్వు విన్నవించుకొన్నదీ చిత్తగించినాను. రేయి రేయంతా ఆలోచించి రేపు సూర్యోదయ ఘడియలో నా తీర్పు ఫర్మానాగా వ్రాయించి రాజముద్ర వేయించి మీ మీ విడిది గుడారాలకు పంపుతాను.

ఇది విన్నటువంటివారై చోళుడూ, పాండ్యుడూ 'దేవర చిత్తం, మా భాగ్యం !' అని వెళ్ళిపోయారు

ఏడోరోజు రాత్రే రాజముద్రిక పోయింది.

ఏ సూర్యోదయ ఘడియలో ఆజ్ఞాపత్రంగా తమ తీర్పును వ్రాయించాలో, ఆ సమయంలోనే నాగమనాయనింవారు తలకట్టుకొని పడుకొన్నారు.

తిమ్మెలినవారికి తలభారం అని సిబ్బందికి తెలిసింది ఈ వైనం ఆ నోటా ఈ నోటా పొక్కి పాండ్యుడికీ, చోళుడికీ తెలిసింది. ఇద్దరూ రెక్కలు కట్టుకొని వచ్చి వాలినట్లు నాయనింవారి నలభై స్తంభాల గుడారంవద్దకు చేరుకొన్నారు.

నాయనింవారు మొదట చోళుని లోపలికి రప్పించుకొన్నవారై, 'చోళుడా ! నువ్వు విజయనగరానికి నమ్మినబంటువై రాయలవారిని కొలుచుకొంటానని బాస చేసినావు తిమ్మెలినవారు గీసినగీటు దాటనని మాటిచ్చినావు. నీ సరిహద్దు ఎంతవరకో ఆమేర దాటనని ప్రమాణం చేసినావు' అని చెప్తూఉండగా "నిప్పు! నిప్పు!' అని నికాయంలో కేకలు వినిపించాయి. నన్నేలిన నాయడా ! చిత్తరువుల గుడారం నిప్పంటుకొంది' అని హేమాంగి నాయనింవారి దగ్గరకొచ్చి చెప్పింది. అప్పుడు వారేం చేశారయ్యా అంటే తమ చేతికి అందుబాటులోనున్న దంతపుపెట్టెని తీసుకొని పరివారం చూస్తూఉండగా దానిని చోళుడి చేతిలో పెట్టి, 'ఇది రాయలవారి ముద్రిక ఉంచిన పేటిక. ఏలినవారి నెలాగైతే కొలుచుకొంటానని బాసచేసితినో దీనినీ అలాగే కొలుచుకో. నీ విడిదిలో దాచు. గుడారాలు కాలిపోయినా రాజముద్రిక భద్రంగా ఉంటుంది' అన్నారు.

'మహాప్రసాదం !' అని పేటికను కన్నుల కద్దుకొని చోళుడు కదిలాడు హేమాంగి అతనిని గుడారంయొక్క పాణిద్వారంవైపు పంపించివేశారు

అంతట నాయనింవారు పాండ్యుని కూడా లోనికి రప్పించుకొని రాజముద్రిక ఉన్న పేటిక పరశురామప్రీతి కాకుండా కాపాడమని అతడికిన్నీ వప్పచెప్పి సింహద్వారంవైపు పంపించివేశారు

చోళుడూ పాండ్యుడూ తమతమ గుడారాలు చేరుకొనేలోగా, నాగమ నాయనింవారి గుడారాలలో రేగిన నిప్పు

చెప్పుక చల్లారింది. హేమాంగి తన్నే లివారి తలకట్టు విప్పి తలంటు పోసింది.

ఆనాటి మాపటివేళ, పంచమహారాయు ల్యాంతోపూ వెంకన్న కొలువుతీరి రాజ ముద్రిక ఉంపించిన పేటికను పట్టుకొని ఒక్కటి సాంఖ్యునికి, బోధునికి విడివిడిగా బహుమానం చేశారు.

ఇద్దరూ చెరొక పేటిక పట్టుకొని బయటికి వస్తూనే ఒకరినొకరు చూసు కున్నారు. ఎవరిచేతిలో కూడా పేటిక ఉండటం చూసి నివ్వెరపోయారు.

సాంఖ్యుని చేతిలోని పేటికను తీసు కొని పట్నం దొమినీడు అనే దండ నాయకుడు నాయకింవారిముందు ఉంపిం చాడు.

బోధుని చేతిలోనిది తీసుకొని అదే విధంగా, మొదటివాని పక్కనే ఉంపిం చాడు.

రెండు పేటికలను చూడగానే నిండు పేరోలగం నివ్వెరపోయింది.

హేమాంగి సుతారంగా నడిచివచ్చి రెండు పేటికలని కొద్దిగా తెరచిచూసి తన్నేలివారి నాయకింవారివంక సాభిప్రా యంగా చూసింది.

శ్రీవారు గొల్లున నవ్వారు.

సాంఖ్యుడూ, బోధుడూ గిజగిజలాడి పోయారు.

నాయకింవారు అప్పుడు గంభీర స్వరంతో ఏమన్నారంటే 'బోధుడా! సాంఖ్యుడా! మీ రిద్దరూ దుష్టులే మీ రాజ్యాలతో సంతృప్తి చెందక ఒకరి రాజ్యం ఇంకొకరు కట్టుకొందామనే ప్రయత్నం చేస్తున్నారు. ఏడు రోజులు మీ ఇద్దరి వాదనలూ విన్నటువంటి వారమై మీరిద్దరూ దుష్టులనే నిర్ణయాని కొస్తిమి. అయితే మీలో ఎవరు అధి కంగా దుష్టులో మేము రుజువు చేసేకన్న మీ చేతులతో మీరే అవిధమైనటువంటిది చేసుకొనడానికి వీలుకల్పించాలని అభి ప్రాయపడితిమి.

అందుకే నిన్న మాపటివేళ మీ ఇద్ద రికీ మేం ఏమని సెలవిచ్చాం -? రాత్రల్లా ఆలోచించి తెల్లవారుజామున సూర్యోదయ ఘడియల్లో ఆజ్ఞాపత్రం వ్రాయించి, అందుపైన రాజముద్రిక ఉంపించుతామని చెప్పాం. మీలో ఎవరు ఎక్కువ దుష్టులైతే వాడు తనకు వ్యతిరేకంగానే మా తీర్పు ఉండగలదని భావించి భయపడతాడని మాకు తెలుసు. మా తీర్పు రాజశాసనం కావాలంటే దాని కింద రాజముద్రిక నిశాని అవసరం అన్నది మీకు తెలుసు. అందుచేత మీలో ఎక్కువ దుష్టుడు నేటి సూర్యో దయ ఘడియలలోగా రాజముద్రికను తస్కరింపచేస్తాడని మేము భావించాం. మేము భావించినట్టే జరిగింది. మీలో ఒకడు, ఆరితేరిన గజదొంగని ఆ పనికి వినియోగించాడు. ఆ దొంగ రాజ ముద్రికని అపహరించడం మేం కన్ను లారా చూస్తిమి. అయినా, భుజబలం తోనే కాక బుద్ధిబలంతో కూడా రాయల వారిని కొలుచుకొంటున్నాం కనుక మేం తస్కరుని రాజముద్రిక దొంగిలించుతూ

ఉండగా చూసీ చూడనట్టు ఊరుకొన్నాం.

'ఎందువల్ల? మేము చోరుణ్ణి పట్టు కొంటే ఏముంది? వాడు ఒక్కడే దొరుకుతాడు. తనను ఈ మహాపచారానికి నియోగించిన వాడి పేరు చెప్తాడా? చెప్పడు. ఒక వికృష్ట తస్కరుడు తప్ప వాడిని కొలువులో తీసుకున్న వాడు దొరకడు. అందుకే ఊరుకొని మా బుద్ధి బలం ఉపయోగించితిమి.

ప్రొద్దుట, మీ ఇద్దరికిన్నీ విడిగా పిలిచి తగు మనుష్యులు చూస్తూ ఉండగా రాజముద్రిక ఉంపించిన పేటిక అని చెరి వక ఖాళీ పెట్టెను ఇస్తిమి. అది రిక్త పేటిక అని మీలో ఒకరికి అప్పటికే తెలుసు. పైకి పెద్ద మనుష్యులవలె నటించాలి గనుక మాటలాడక తీసుకు వెళ్ళినారు.

ప్రొద్దుట మా విడిదినుంచి తీసుకు వెళుతున్న పేటికలో రాజముద్రిక ఉందని తగు మనుష్యులు భావించిరి. కనుక సాయంత్రం మీరు పేటికని తిరిగి తీసుకొని వచ్చాక అందులో అది లేకపోతే ఎవరైనా ఏమనుకొంటారు? ఎవరినైతే సంరక్షించమన్నామో, అతడే అది ఈనాడు అపహరించాడని అందరూ తల పోస్తారని విన్న రాత్రి దొంగతనం చేయించిన సామంతుడే ఈ సాయంత్రం దానిని పేటికలో పెట్టి తిరిగి తీసుకు వచ్చెను.

'ఎవరి పేటికలో రాజముద్రిక ఉంటుందో వాడే ఎక్కువ దుష్టుడు'. అని నాయనింవారు సింహగర్జనవలె పలికే సరికి వింధు పేరోలగం కంపించి పోయింది.

హేమాంగి రెండు పేటికలూ పూర్తిగా తెరిచింది.

పాండ్యుడు తెచ్చినదానిలోనే సముజ్జ్వల కాంతులతో రాజముద్రిక విరాజిల్లుతోంది.

పాండ్యుని మొఖాన నిజంగా కత్తి వేస్తే నెత్తురులేదు. కత్తి వేసినది — నాగమనాయనింవారే

'పాండ్యుడు పరమదుష్టుడని తేలింది కదా! వాడి రాజ్యం నాకు కట్టబెట్టండి'. అని చోళుడు నాయనింవారికి వేడుకోలు చెప్పుకొన్నాడు.

'లేదు వాడి రాజ్యం నేనే కట్టుకొంటాను. ఎందుకయ్యా అంటే మా ఇష్టవేశ్య తార హారాన్ని పాండ్యుడు నియోగించిన దొంగ తస్కరించాడు. పాండ్యుడి రాజ్యమంతా కలిసి ఆ తార హారం విలువ చెయ్యదు,' అన్నారు నాయనివారు.

'పోనీయండి నా రాజ్యం నాకుంటే చాలు!'

అని చోళుడు అంజలిబద్ధుడై అంటూ ఉంటే నాయనింవారు లేచొచ్చి 'పాండ్యుడి రాజ్యం తారహారానికి సరిపోదు అది వెలవిస్తిమికదా, ఆ విలువకి సరిపడేవంత రాజ్యం కట్టుకోవాలి అందుకు ఏ రాజ్యాన్ని కూడా మేమే చేపడతాం.' అన్నారు.

పాండ్య, చోళ దేశాలు రెండింటినీ ఈవిధంగా భుజబలంతోనూ, బుద్ధిబలంతోనూ వశపరుచుకొన్నారని అందరూ వేనోళ్ళ చెప్పుకొన్నారు

అయితే భుజబలం నాయనింవారిది, బుద్ధిబలం హేమాంగిది అని ఇప్పటిదాకా ఎవరికీ తెలియదు. ★

"హుషారు కావాలంటే
బేజారు పోవాలంటే
మందొక్కటే 'మందు'రా-"

అందుకే-

శ్రీ వెంకటరమణా వైన్స్
కే పదండిరా !!

బ్రాంది, విస్కీ, జిన్, రమ్, చల్లని బీరు
సరసమైన ధరలకు దొరుకుతాయ్, హాయ్ హాయ్!

శ్రీ వెంకటరమణా వైన్స్
హోల్‌సేల్ & రిటైల్ వైన్ మర్చంట్స్
నాజ్ థియేటర్ బిల్డింగ్స్, కొత్తపేట
గుంటూరు-1